# శిరిగిరి వెంకట్రావు



శిరిగిరి వెంకట్రావు గారి చిన్నతనంలోనే తల్లి చనిపోయిన కారణంగా వారు కరవదిలో మేనమామ ఇంట పెరిగారు. యుక్త వయస్సు వచ్చాక మేనమామ కూతురును వివాహం చేసుకొన్నారు. అయినా చేకూరపాడుతో ఉన్న సంబంధ బాంధవ్యాలను తాను జీవించి ఉన్నంత వరకు కొనసాగించారు. వ్యవసాయం ప్రధాన వృత్తి. వ్యవసాయంలో బాగానే సంపాదించారు. డబ్బు విషయంలో జాగ్రత్తగా ఉండేవారు. అవసరమైన వారికి సహాయం చేస్తూ ఉండే వారు. నిజాయితీ పరుడు.

శ్రీ వేణు గోపాల స్వామి పాఠశాలకు ప్రధాన భవనంకు వెనుకవైపున్న, తనకు వారసత్వంగా వచ్చిన స్థలాన్ని ఉచితంగా పాఠశాలకు ఇచ్చారు. వ్యవస్థాపక సభ్యులతో కలసి పాఠశాలకు అవసరమైన సహాయ సహకారాన్ని ఇస్తుండేవారు. వీరికి ఇద్దరు అబ్బాయిలు. ఒక అమ్మాయి. మొదటివారు డిగ్రీ వరకు చదివి ప్రింటింగ్ వృత్తిలో హైద్రాబాదులో స్థిరపడ్డారు. వీరికి ఒక అమ్మాయి. అమెరికాలో ఉద్యోగం చేస్తున్నారు. రెండవ అబ్బాయి వ్యవసాయంలో స్థిరపడ్డారు. వారి అబ్బాయి కూడా తండ్రికి తోడుగా వ్యవసాయంలో ఉన్నారు. వారి అమ్మాయి హైద్రాబాదులో స్థిరపడ్డారు. ఆమెకు ఇద్దరు కుమారులు. ఇంజనీరింగ్ చదువుతున్నారు.